అంబేడ్కర్ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్స్

షాపుల బహిరంగ వేలం

శెనార్తి మీడియా, కరీంనగర్:

కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో స్మార్ట్ సిటీ కింద నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని 22 షాపులు, బాంకెట్ హాల్, డార్మెటరీ సూట్ రూమ్‌లకు నగరపాలక సంస్థ బహిరంగ వేలం నిర్వహించింది. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆధ్వర్యంలో కళాభారతిలో జరిగిన ఈ వేలంలో రిజర్వేషన్ కోటా ప్రకారం 8 షాపులు ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, నాయీ బ్రాహ్మణులు, స్వయం సహాయక సంఘాలకు కేటాయించారు. మిగిలిన 14 షాపులు, బాంకెట్ హాల్, డార్మెటరీ సూట్ రూమ్‌లను జనరల్ కేటగిరీకి కేటాయించి వేలం వేశారు. ప్రతి షాపుకు రూ.10వేలు డీడీ, బాంకెట్ హాల్, డార్మెటరీకి రూ.50,000 డీడీ చెల్లించిన వారికి మాత్రమే వేలంలో పాల్గొనే అవకాశం కల్పించారు. లీజు దక్కించుకున్న వారు మూడు నెలల ముందస్తు అద్దె చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులకు డిపాజిట్ మినహాయింపు ఇచ్చారు. వేలంలో పాల్గొని షాపులు, హాల్ దక్కిం చుకున్న వారు మూడు రోజుల్లో మిగిలిన డిపాజిట్ చెల్లించి ఏడురోజుల్లో ఒప్పందం చేసుకోవాలి. కొన్ని షాపులు, హాల్‌కు ఎవరు వేలం వేయకపోవడంతో వాటికి మరో తేదీ నిర్ణయించనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, ఆర్వో శివ ప్రసాద్, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు, ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

శెనార్తి మీడియా, కరీంనగర్

కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలోని రాజీవ్ చౌక్, శనివారం మార్కెట్ ప్రాంతాలను సోమవారం పర్యటించారు. పారిశుధ్య పనులు, ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగుపరచాలని సూచించారు. గార్బేజ్ పాయింట్ల వద్ద రోడ్లపై చెత్త పేరుకుపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. డివిజన్ వారీగా స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి వెళ్లి చెత్తను వేరు చేసి సేకరించాలి. సేకరించిన చెత్తను ముందుగా డీఆర్‌సీసీకి తరలించి, అక్కడి నుండి మాత్రమే మిగిలిన చెత్తను డంప్ యార్డ్‌కి తరలించాలన్నారు. ఫుట్‌పాత్, రోడ్డు ఆక్రమణలను పూర్తిగా నివారించాలని, రోడ్లు లేదా ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసే వారికి జరిమానా విధించాలన్నారు. ఎక్కడ ఆక్రమణలు ఉన్నా వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ వేణు మాధవ్, పారిశుధ్య విభాగం, డీఆర్‌సీసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

యూత్ అవార్డు కార్యక్రమంలో మైనార్టీ నాయకులు

శెనార్తి మీడియా, కరీంనగర్:

ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక డాక్టర్ కలాం స్టార్ట్ అప్ యూత్ అవార్డు కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ 2024లో బీజేపీ మైనార్టీ ఫ్రంట్ ప్రారంభించిన ఈ అవార్డు భారత మాజీ రాష్ట్రపతి, క్షిపణి శిల్పి, దర్శనికుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవించడమే లక్ష్యమని తెలిపారు. యువ ఆవిష్కరణలు, వ్యవస్థాపకులను గుర్తించి ప్రేరేపించేందుకు రూపొందించిన ఈ ప్రోగ్రాం వికసిత్ భారత్ లక్ష్య సాధనలో కీలకమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అర్హులైన అభ్యర్థులలో ముస్లిం సమాజంతో సహా మైనార్టీ వర్గాలకు చెందిన 27 మంది యువకులకు కలాం అవార్డు ప్రధానం జరిగినట్లు తెలిపారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన మైనార్టీ మోర్చా నేతలు

ఢిల్లీలో జరిగిన కలాం స్టార్ట్ అప్ యూత్ అవార్డు కార్యక్రమంలో పాల్గొనేందుకు కరీంనగర్ నుండి వెళ్లిన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, ఉపాధ్యక్షుడు బషీరుద్దీన్, కార్యదర్శి బల్బీర్ సింగ్ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆవిర్భావ సభకు తరలిన సిరిసిల్ల ముదిరాజ్ సంఘం నాయకులు

శెనార్తి మీడియా, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ముదిరాజ్ సంఘ నాయకులు, సభ్యులు హైదరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభకు మంగళవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చొక్కాల రాము ముదిరాజ్ ఆధ్వర్యంలో కులస్తులు భారీగా పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ, నీలం మధు ముదిరాజ్ నేతృత్వంలో ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి ఈ సమితి ఏర్పాటైందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభా ఉన్నప్పటికీ సమాజం ఇంకా వెనుకబడిపోయిందని, బీసీ 'డీ' వర్గం నుంచి 'ఏ' వర్గానికి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ స్థాయి అధ్యక్షులు, కుల సంఘ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం

శెనార్తి మీడియా, నల్లగొండ:

నల్లగొండ మండలం రంగారెడ్డి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పారేపల్లి గూడె గ్రామానికి చెందిన పకీరు జితేందర్ రెడ్డికి రూ.60,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సిఫార్సుతో అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పకీరు కృష్ణా రెడ్డి, ఫకీరు ప్రతాప్ రెడ్డి, అర్థం గోవర్ధన్ రెడ్డి, దోటి యాదయ్య, సింగపంగా శ్రవణ్, సింగపంగా నరసింహ, నర్రా వెంకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మామిళ్ల నగేశ్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం కీలక ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో ఈ నిధులు ఎంతో ఉపయుక్తమని, రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులందరికీ అందజేస్తున్నారని పేర్కొన్నారు.

అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి

నూతన కమిటీల ప్రమాణస్వీకారం

శెనర్తి మీడియా, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి అన్ని మండలాల నూతన కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం సిరిసిల్ల వాసవి భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజీవ్ దేశ్ పాండే అధ్యక్షత వహించారు. నూతన కమిటీ సభ్యులందరికీ రాజీవ్ దేశ్ పాండే ప్రమాణ స్వీకారం నిర్వహించగా, భవిష్యత్ కార్యాచరణపై పలు సూచనలు చేశారు. అయ్యప్ప సేవకులు, భక్తులు జిల్లాలోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

శెనార్తి మీడియా, కరీంనగర్ : మానకొండూరు మండలం చెంజర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో మానేరు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్ మడేకర్ ఐ హాస్పిటల్ రేకుర్తి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా, 35 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో రేకుర్తి ఐ హాస్పిటల్ వైస్ చైర్మన్ చిదుర సురేష్, మానేరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, కార్యదర్శి జిల్లా కృష్ణ, చింత సురేష్, పడమటింటి రమేష్, గడ్డి గణేష్, గొల్లెన కొమురయ్య, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, పెట్టాం సంపత్, డాక్టర్ రమేష్, కరోబార్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

శెనర్తి మీడియా, బెజ్జంకి :

బెజ్జంకి మండల గుండారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు సాన వేణు ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి వద్ద కుంకుమార్చన నిర్వహించేందుకు హిందూ సంఘాలు మంగళవారం పిలుపునిచ్చిన నేపథ్యంలో, భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరవుతారని సమాచారం అందడంతో ఈ చర్య చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం, కార్యక్రమాలను అడ్డుకోవడం దురదృష్టకరమని సాన వేణు విమర్శించారు. గత ప్రభుత్వాల తరహాలో గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులు పరిపాటిగా మారాయని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు స్థానం లేదని ఆయన తెలిపారు.

వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలి

శెనార్తి మీడియా, కరీంనగర్:

రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని బీజేపీ నేతలు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు వినతిపత్రం సమర్పించారు. నగరంలోని వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలను కల్పించాలని సూచిం చారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలివెళ్లే రహదారుల స్థితిగతులను పరిశీలించి, గుంతల రహదారులను యుద్ధప్రాతిపదికన పూడ్చాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు మంజుల-రమేష్, మాజీ కార్పొరేటర్లు వంగల శ్రీదేవి-పవన్, కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, దురిశెట్టి అనుప్, బండ సుమా-రమణారెడ్డి, కొలిపాక అంజయ్య, రాపర్తి ప్రసాద్, కొలిపాక శ్రీనివాస్, నాగస ముద్రం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రసమయి పరామర్శ

శెనార్తి మీడియా, బెజ్జంకి:

బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కిస రాజిరెడ్డి ఇటీవల వ్యవసాయ పనుల సమయంలో కాలు జారి పడిపోవడంతో ఎడమ చేతికి గాయమైంది. అదే విధంగా బోనగిరి దుర్గయ్యకు కాలుకు శస్త్రచికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న మానకొండూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ మంగళవారం వారిని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ముక్కిస తిరుపతి రెడ్డి, చింతలపల్లి సంజీవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముక్కిస తిరుపతి రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల్. శేఖర్ బాబు, పాక్స్ డైరెక్టర్ కరివేద సరోజన దేవేందర్ రెడ్డి, పల్లె రాజు, పాకాల కృష్ణకర్ రెడ్డి, ముక్కిస అంజిరెడ్డి, లింగాల శంకర్, అర్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా

శెనార్తి మీడియా, బెజ్జంకి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బెజ్జంకి మండల కేంద్రంలో 'హర్ ఘర్ తిరంగా' ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసి పూలమాలలతో అలంకరించారు. అనంతరం మాజీ సైనికుడు, రాంసార్ గ్రామానికి చెందిన మెంగని మల్లేశం, రైతులను సన్మానించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొలిపాక రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బుర్ర మల్లేశం, సీనియర్ నాయకులు దొమ్మట రాములు, కొత్తపేట రామచంద్రం, సంగ రవి, సాన వేణు, బుర్ర కిషన్, వడ్లూరి శ్రీనివాస్, ఒగ్గు కనకయ్య, శ్రీనివాస్, రావుల రాజిరెడ్డి, నేతి మహేష్, పోతుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

శెనార్తి మీడియా, బెజ్జంకి: బెజ్జంకి మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భా వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి బోనగిరి రూపేష్ ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, సాయి, అరుణ్, రాము, రాజు, మాణిదీప్, శంకర్, రమ్య, ప్రవళిక, నాగలక్ష్మి , మమత, అక్షయ, లక్ష్మి ప్రియా, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి డి. మహేష్, చరణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షా ల వేళ కంట్రోల్ రూం ఏర్పాటు

కరీంనగర్ : రాబోయే భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈమేరకు టోల్‌ఫ్రీ నంబరు 0878 2997247 ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూం సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు.

మంచిర్యాల హైటెక్ సిటీలో మెగా రక్తదాన శిబిరం

శెనార్తి మీడియా, మంచిర్యాల:

మంచిర్యాల హైటెక్ సిటీలోని విద్యుత్ భవన్‌లో టీఎస్ ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ జాడే ఉత్తమ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బొమ్మ సత్తిరెడ్డి, కన్వీనర్ పి.రామేష్, డివిజనల్ ఇంజినీర్లు ఎం.ఎం. ఖైసర్, బి.రాజన్న, ఏడీలు మోహన్ రెడ్డి, వేణుగోపాల్, రాజశేఖర్, రవి కుమార్, కాటం శ్రీనివాస్, శరత్, ఏఈలు మంచాల శ్రీనివాస్, సాయికృష్ణ, మహేందర్ రెడ్డి, కలీం, పీఓ చంద్రమోహన్, యూనియన్ నాయకులు దుండే గుండయ్య, ముష్క నర్సయ్యతో పాటు జిల్లా విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 100 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ జాడే ఉత్తమ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తలసీమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు సహాయార్థం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల రక్తనిధి కేంద్రానికి రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం రక్త నిల్వలు అట్టడుగు స్థాయిలో ఉన్నందున, స్వచ్ఛంద సేవా సంస్థలు, యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను రక్షించాలన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, స్టేట్ ఎంసీ మెంబర్ వి.మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కె.సత్యపాల్ రెడ్డి, బి.సత్యనారాయణరావు పాల్గొన్నారు.